## పర్యాటక పటంలో కోటగుళ్ళు, గణపసముద్రానికి చోటు



2లో..




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 6, జనవరి 2025 పేజీలు 8


## అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



2లో..

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- గీసుగొండ మండలం మొగిలి చెర్లలో రూ. 8.40 కోట్లతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి
- ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద త్వరలో భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం రూ. 12 వేలు

వరంగల్ సిటీ, జనవరి 5(ప్రజాజ్యోతి): అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత తమదేనని అన్నారు.





## డిప్యూటీ సీఎం

## వరంగల్ టూర్ "సక్సెస్"

ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..!

డిప్యూటీ సీఎం బట్టికి పోలీసుల గౌరవ వందనం..!



వరంగల్ ప్రతినిధి జనవరి 5 ప్రజా జ్యోతి న్యూస్

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పర్యటన విజయవంతమైంది. బట్టి విక్రమార్క కు అధికార యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వరంగల్ కు విచ్చేసిన బట్టి విక్రమార్కకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట రామిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఎన్పీడీసీఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి తన స్వాగతం పలికారు.





## సంగెంలో కబడ్డీ పండుగ

- వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ ఇంటర్ జోనల్ కం సెలక్షన్స్
- బాలురు వర్ధన్నపేట ప్రథమ స్థానం..ఖానాపూర్ రెండవ స్థానం
- బాలికలు నర్సంపేట సబ్ డివిజన్ మొదటి స్థానం..ఖానాపురం రెండవ స్థానం
- క్రీడాకారులను ఘనంగా సన్మానించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు బీసీ నాయకులు

6లో..

సంగెం,(ప్రజాజ్యోతి): క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి,వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిల్పాలని హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గ్రంధాలయ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ ఆకాంక్షించారు.



# అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం






మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత తమదేనని అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా, మహానగర పాలక సంస్థ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచెర్ల లో 8 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించే మూడు 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మురళి నాయక్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పరకాల నియోజకవర్గ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు సీనియర్ శాసనసభ్యుడైనప్పటికి నిత్యం తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కావాలని అడుగుతూ ఉంటారని అన్నారు. సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కరెంట్ కష్టాలు తీరి భవిష్యత్తులో నాణ్యమైన విద్యుత్తు అందుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కోరిన నిధులను తప్పకుండా మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలించినప్పటికీ లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, అదనంగా 7 లక్షల కోట్ల పైబడి అప్పులు మోపిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నను ఇచ్చిన వాగ్దానాలను నిబద్ధతతో 22 వేల కోట్ల రూపాయల మేర 2 లక్షల లోపు రుణాలను నేరుగా రైతుల ఖాతాలో పంపించి మాఫీ చేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ వారి ఇంటింటికి సర్వే చేసి మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేశామన్నారు. తాముగా గత ఏడాది గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ శాఖలలో 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సంక్రాంతి నుండి ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలు, కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మ భరోసా క్రింద జనవరి 26 నుండి ప్రారంభిస్తామన్నారు.

ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పాటుపడే ప్రభుత్వమని పాలకుల కోసం కాదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మహిళలను మహారాణులుగా చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం ప్రమాణం చేసిన అరగంటలోపే ఉచిత బస్సు రవాణా అమలు చేసి చూపించామని డిప్యూటీ సీఎం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షలకు పెంచామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై పంపిణీ చేస్తున్నామని, గత మార్చి నెల నుండి 200 యూనిట్ల వరకు గల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయదారులకు ఉచిత విద్యుత్, రైతు సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంటకు కనీస మద్దతు ధర, సన్న బియ్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చొప్పున అందించుటకు చర్యలు మొదలు పెట్టామన్నారు. కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేయుటకు ఈ సంవత్సరం 5 వేల కోట్లు వెచ్చించినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# పర్యాటక పటంలో కోటగుళ్ళు, గణపసముద్రానికి చోటు

మొదటి పేజీ తరువాయి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**



తెలంగాణ టూరిజం విడుదల చేసిన వీడియోలో స్థానం ప్రపంచవ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్న పర్యాటకశాఖ హర్షం వ్యక్తం చేసిన కోటగుళ్ల పరిరక్షణ కమిటీ తెలంగాణ ప్రభుత్వం పర్యటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రచారం కోసం చిత్రీకరించిన వీడియోలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కాకతీయులు నిర్మించిన గణపసముద్రం సరస్సు మత్తడికి చోటు దక్కింది. ప్రభుత్వం మొదటిసారి పర్యాటక అందాలు, వారసత్వ కట్టడాలుగా పేరొందిన కాకతీయుల గణపురం కోటగుళ్లు, గణప సముద్రాలకు సముచిత స్థానం కల్పించింది. రామప్ప దేవాలయం, భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట ఆలయం. పాండవుల గుట్ట, నాగార్జునసాగర్, జోడేఘాట్ లోయ, నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కిన్నెరసాని వైల్డ్ లైఫ్ సాంక్చురి, ప్రాజెక్టు కొమురం భీంప్రాజెక్టు ఎస్సారెస్పీ(నందిపే), బ్యాక్ వాటర్స్ తెలంగాణ అవేట్సు వీడియో చిత్రంలో ఉండగా రాష్ట్రంలోని ముఖ్య పర్యటక ప్రాంతాల సరసన గణపురం కోటగుళ్లు (గణపేశ్వరాలయ సముదాయం), గణప సముద్రాలను వీడియో చిత్రంలో అవకాశం కల్పించారు. సుమారు నిమిషం నిడివి గల పర్యటకశాఖ ప్రచార వీడియోలో నిలిపి వాటి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారు. పర్యటకశాఖ వెబ్ సైట్ లో పొందుపరిచారు. గత 18 సంవత్సరాలుగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ కొనసాగుతుండగా ఎట్టకేలకు పర్యాటక పటంలో చోటు దక్కడం పట్ల కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సర్వసభ్య సమావేశం

**వరంగల్ సిటీ, జనవరి 5 (ప్రజాజ్యోతి):**

వరంగల్ నగరంలోని జర్నలిస్ట్ భవనంలో టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ అధ్యక్షతన ఆదివారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. తీర్మానంలో నూతన సభ్యత్వం కార్యక్రమం యూనియన్ సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుతో పాటు వాహనాలకు స్టిక్కర్లను ముద్రించడం, యూనియన్ సభ్యులకు ఆరోగ్య సమస్యలపై ఐదుగురు సభ్యులకు కమిటీ ఏర్పాటు, అక్రిడేషన్ కమిటీలో మూడు నియోజకవర్గాలకు గాను సముచిత స్థానం కల్పించడం, గతంలో 10 సంవత్సరాలు వర్కింగ్ జర్నలిస్ట్ అయి ఉండి ప్రస్తుతం పిడిఎఫ్ పేపర్లు, యూట్యూబ్ ఛానల్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఐజేయు సభ్యత్వము ఇవ్వట అంశాలపై శనివారం ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఐజేయు అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జన్ను స్వామి కుర్ర వెంకన్న, కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోదాటి గోపాల కృష్ణ, జాయింట్ సెక్రెటరీ బొల్ల అశోక్, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్ కుమార్, శీలం రమేష్, మహాదేవుని జగదీష్, ప్రసాద్ రెడ్డి, దేసు లక్ష్మణ్, నాజర్, దొడ్డ శ్రీనివాస్, సంగెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సాయి సేవా పరపతి సంఘం 12వ వార్షికోత్సవం

**వరంగల్ సిటీ, జనవరి 5(ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల శ్రీ సాయి సేవా పరపతి సంఘం 6వ సర్వసభ్య సమావేశం (12వ వార్షికోత్సవం) ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు రాగి శ్రీకాంత్ ప్రారంభోపన్యాసం చేయగా, ప్రధాని కార్యదర్శి రావుల సురేష్ వార్షిక నివేదిక విడుదల చేశారు. గత రెండు సంవత్సరాల జమ ఖర్చులు, ఆదాయ వ్యయాలు, సభ్యుని వాటాధనం, ప్రస్తుత నిల్వ సొమ్ము, ఒక్కొక్క సభ్యుని వాటాధనం వివరాలను సభ్యులందరికీ వివరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాగి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బండారి అరవింద్, ప్రధాన కార్యదర్శి రావుల సురేష్, సహాయ కార్యదర్శి పాకాల ధనుంజయ్, కోశాధికారి రావుల మహేష్, సహాయ కోశాధికారి దువ్వ రాజ్ కుమార్, ముఖ్య సలహాదారులు కొట్టె వినయ్ కుమార్, దున్నాల విజయ్ కుమార్, కుందె రాధాకృష్ణ, దున్నాల జితేందర్, షేర్ల కిషోర్ మరియు ఆర్గనైజర్స్ గా మండల రమేష్, శ్రీనివాస్, దుబ్యాల అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాగి శ్రీకాంత్ మాట్లాడుతూ సభ్యులందరి సహాయ సహకారాలతో సంఘము దినదినాభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. సంఘం తో పాటు సభ్యులందరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సభ్యులందరి ఆమోదంతో పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. దానికి సభ్యులందరూ ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మరిపెడ నివాసి యువనిత్ రెడ్డి కి గోల్డ్ మెడల్

**మరిపెడ,జనవరి05(ప్రజాజ్యోతి)**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఆర్ఎస్ ఫ్లాజా బుక్స్ డిస్ట్రిబ్యూటర్, పోప్రే ఈ టర్ రేసు. సునీత, సత్తిరెడ్డి దంపతుల పెద్ద కుమారుడు రేసు.యువనిత్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుకుంటూ, క్రీడల్లో రాణిస్తున్నారు.ఈ క్రమంలోనే ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కర్ణాటక రాష్ట్రంలోని పుత్తూరు జిల్లాలో ఇటీవల జరిగిన నేషనల్ భుడోకన్ 42 కరాటే పోటీల్లో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించాడు.అదేవిధంగా ఈనెల 4వ తారీఖున హైదరాబాదులో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో గెలుపొంది సిల్వర్ మెడల్ సాధించాడు.దీంతో మున్సిపాలిటీ ప్రజలతో పాటు,బంధుమిత్రులు యువనిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



## ప్రెషర్ బాంబు పేలు వ్యక్తికి గాయాలు

**వెంకటాపురం,జనవరి 05 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రెషర్ బాంబు పేలిన సంఘటన కలకలం రేపింది.ఆదివారం అంకన్న గూడెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ముత్యందార అటవీ ప్రాంతానికి కట్టెల కోసం వెళ్లిన క్రమంలో బొగ్గుల.నవీన్ అనే వ్యక్తి మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ బాంబు మీద అడుగు వేయడంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో అది పేలి అతని ఎడమ కాలు కొంత భాగం ఛిద్రం అయింది. అతనితో ఉన్న వ్యక్తులు108 వాహనానికి సమాచారం అందించారు.వెంటనే బయలుదేరిన సిబ్బంది రోడ్డు మార్గం వెంట ప్రమాదం జరిగిన ప్రదేశానికి వాహనం వెళ్లే పరిస్థితి లేకపోవడంతో మధ్యలోనే ఆపాల్సి వచ్చింది.108 సిబ్బంది స్థానికుల సహాయంతో కావడి డోలికట్టి అడవిలో చాలా దూరం వాహనం దగ్గరికి మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది.గాయపడిన వ్యక్తికి ఎక్కువగా రక్తస్రావం అవుతుండడంతో వెంటనే108 వాహనంలో ఏటూర్ నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ములుగు హాస్పటల్ కు తరలించనున్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఏదేమైనా పశువుల మేతకు గానీ,ఇతర అవసరాల నిమిత్తం అడవిలోకి వెళ్లాలంటేనే ఏ క్షణంలో ఏమవుతుందోనని మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అది మావోయిస్టులు అమర్చినబాంబా,లేక అడవి జంతువుల కోసం వేటగాళ్లు అమర్చిందా అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఫిబ్రవరి 7న హైదరాబాద్ కు రండి

**– మాదిగలకు పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్**

**వెంకటాపురం,జనవరి 05 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం.మహేష్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్,దాని అనుబంధ సంఘాలు ఆదివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి.శ్యాంబాబు పాల్గొని మాట్లాడుతూ..సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మంద.కృష్ణ ఆదేశాల మేరకు ఈనెల 8న వెంకటాపురం మండలం నుండి మాదిగ కళాకారుల బస్సు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి మాదిగ కళాకారులు, మాదిగ ఉపకులాలు హాజరై బస్సు యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతుకల,లక్ష డప్పుల మహా యుద్ధభేరి ప్రదర్శనను విజయవంతం చేయడానికి ప్రతి మాదిగ ఇంటికొక డప్పు సంకనేసుకుని సమూహంగా బయలుదేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ములుగు జిల్లా అధికార ప్రతినిధి గజ్జల.ప్రసాద్ మాదిగ, ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా వాజేడు మండల ఇన్చార్జి వావిలాల. స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల. మల్లేష్ మాదిగ,కోగిల.మల్లికార్జున్ మాదిగ,వేల్పుల.మనోజ్ మాదిగ,చెన్నం.నరేష్ మాదిగ, తిప్పనపల్లి.రాంబాబు మాదిగ, వావిలాల.మోహన్ మాదిగ పాల్గొన్నారు.

## ఇండ్లు ఇళ్ల స్థలాల కోసం ధర్నా

**– సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి**

**సిపిఎం మండల కార్యదర్శి మునిగేల రమేష్**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి ) :-** మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది పేదలు ఇల్లు ఇండ స్థలాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పిన పాలకులు ఇప్పటివరకు నెరవేర్చలేదని, వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు కట్టించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని కోరారు. పేదలందరు రేషన్ కార్డు లేక చాలా కుటుంబాలు ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించబడుతుందని ఇల్లు లేని నిరుపేదలు ప్రజలు ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాయకులు కొడపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల భాస్కర్, తోడెంగల ఐలయ్య, కత్తుల రాజు, యార మోహన్ మునిగే నరసింహులు, మంద మహేందర్, కత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిపిఏ..క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ..!

**సంగెం,(ప్రజాజ్యోతి):**



తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్(టీపీఏ)ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్,డైరీని రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామచంద్రరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ రావు ఆవిష్కరించారు.ఆదివారం రోజున డెల్టా స్కూల్ కార్యాలయంలో జరిగిన వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సురేశ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామచంద్రరావు హాజరై మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సైకాలజిస్ట్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని,ప్రతి ఒక శాఖలో ఒక సైకాలజిస్ట్ ఉండాలని స్కూలు కాలేజీలు ఎంతో మంది మానసికంగా బాధపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు శివుడు,అపర్ణ,శ్రీవిద్య,అనిల్ కుమార్, నిరజ, వెంకటేశ్వర్లు, గోవర్ధన్,శంకర్ నాయక్,శ్రీకాంత్ పాల్గొన్నారు.



## పెన్షనర్ల సేవలు అభినందనీయం పెండింగ్ డిఏలు విడుదల చేయాలి

**తొర్రూరు, జనవరి 5 ( ప్రజా జ్యోతి )**

పెన్షనర్ల సేవలు అభినంద నీయమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి రాజయ్య, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు తక్కలపల్లి రవీందర్రావు అన్నారు ఆదివారం తొర్రూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెన్షనర్స్ డే నిర్వహించారు. పలువురు పెన్షనర్లను శాలువా మెమెంటో తో సత్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డిఏలు, మెడికల్ బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు., పెన్షనర్లకు బస్సు పాస్ రాయితీ సౌకర్యం, స్పెషల్ టీచర్లకు నోడల్ ఇంక్రిమెంట్లు, పెన్షన్ల కోసం ఏర్పాటుచేసిన వెన్ నెట్ సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేసి మందులు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఫౌండేషన్ నిర్వాహకులు రవీంద్ర మాట్లాడుతూపెన్షనర్లు తమ ఉద్యోగ జీవితంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ఎంతోమందిని, ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని , పెన్షనర్లు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత సేవలు అందించాలని సూచించారు, వారి సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం ఆల్ పెన్షనర్స్ నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య, కార్యదర్శి కే వెంకటాచారి, నాగేశ్వర్, నారాయణ, బికోజీ, లలిత, మనోహర్, ప్రేమ్ సింగ్, ఉప్పలయ్య, మధురా దేవి, మనోహర్, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.



# "యూత్ కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ"

**యూత్ కాంగ్రెస్ నేతలను అభినందించిన ప్రణవ్**

**ప్రజలకు యువత అందుబాటులో ఉండాలి**

**కమలాపూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి) న్యూస్**

ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి యువకులు చేరవేయాలని యువత సన్మార్గంలో నడిచి గొప్ప స్థాయికి ఎదగాలని నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రణవ్ నివాసంలో కమలాపూర్ యూత్ కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రణవ్ మాట్లాడుతూ శ్రీకాంత్ ను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నేతలకు నూతన సంవత్సర శు



భాకాంక్షలు ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాక అనిల్, పుల్ల వెంకటేష్, పొనగంటి మల్లయ్య, అన్నం ప్రవీణ్, కొల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల వినతి

**భీమదేవరపల్లి జనవరి 5 ప్రజా జ్యోతి...**

జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు వారి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 31 రోజులుగా సమ్మె చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా పర్యటనకు వస్తున్న సమాచారం మేరకు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఆయనను కలిసి తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని అప్పటివరకు తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ మీ సమస్యలు తెలుసని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, కెజిబివి ఎస్ఓ అర్చన, కుమారస్వామి, రఘు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం ఆర్ ఎఫ్ ఆర్థిక భరోసా

**– లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి ) :–**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి చెందిన 14 మందికి 5 లక్షల 31 వేల 500 రూపాయల విలువగల చెక్కులను, చిల్పూర్ మండలానికి చెందిన 6 కి 2 లక్షల 01 వేయి రూపాయల విలువగల చెక్కులను మరియు స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 5 లక్షల 72 వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం మూడు మండలాలకు సంబంధించిన మొత్తం 35 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13 లక్షల 04 వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.



అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ ఛైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని గెలిపించాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, కోశాధికారి కొండ నాగమల్లయ్య**

**టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ**

**తొర్రూరు , జనవరి 5 ( ప్రజా జ్యోతి )**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపిద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య అన్నారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ అధ్యక్షతన జడ్.పి.హెచ్.ఎస్ తొర్రూరు పాఠశాల ఆవరణంలో టీఎస్ యుటిఎఫ్ 2025 నూతన డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరో మారు నర్సిరెడ్డి ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని తెలంగాణలో 5,8 తరగతులలో నో డిటెన్షన్ విధానాన్ని రద్దు పరచవద్దని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కొండ నాగమల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐటీ స్లాబ్ రేట్లు తగ్గించాలని సేవింగ్స్ పరిధి పెంచాలని సిపిఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని పిఆర్సి నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, మండల ఉపాధ్యక్షులు మల్లయ్య, చైతన్య, కోశాధికారి యాకేందర్, కార్యదర్శులు రాయలు, శంకర్ సభ్యులు మహేందర్, మహేష్, పల్లవి స్రవంతి, విజయ, నాగు మీరా, రంజిత్, యాకూబ్, లింగరాజు, నరసయ్య, వెంకటేశ్వర్లు, యాకయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# 20 లక్షలతో మున్నూరు కాపు మినీ ఫంక్షన్ హాల్ మంజూరు

**... ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జనవరి 05 ( ప్రజాజ్యోతి ) :**

నియోజకవర్గ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన శివునిపల్లి మున్నూరు కాపు పరపతి సంఘం మొదటి వార్షిక సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరపతి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరపతి సంఘం ఏర్పాటు చేసి శివునిపల్లి మున్నూరుకాపు కులస్తులను ఏకం చేయడం అభినందించదగిన విషయమని తెలిపారు. పరపతి సంఘం ద్వారా ఆపద సమయంలో రుణ సదుపాయం కల్పించడం, సభ్యులు చనిపోతే ఆర్థిక సహాయం చేయడం చాలా విషయమని అన్నారు. రానున్న రోజులలో మున్నూరు కాపు పరపతి సంఘం ఆర్థికంగా ఎదగాలని నిరుపేదలకు, విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. ఎవరైనా కలిసి ఉండడం బలాన్ని ఇస్తుందని వెల్లడించారు.



మున్నూరు కాపు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది రెండవ వార్షికోత్సవం నూతన ఫంక్షన్ హాల్లో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పరపతి సంఘం కార్యవర్గం, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలిన గణపురం బీసీ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 05**

హైదరాబాదులో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నిర్వహించిన స్థానిక ఎన్నికల అవగాహన సదస్సులో భూపాలపల్లి జిల్లా గణపురం మండలం నుండి తీన్మార్ మల్లన్న టీం, బీసీ నాయకులు, మున్నూరు కాపు జిల్లాప్రధాన కార్యదర్శి గండు రమేష్, అంబటి అశోక్ యాదవ్ గండు కరుణాకర్, సంతోష్ పటేల్ శ్రీపతి బద్రి గౌడ్, మోటపోతుల సమ్మయ్య, సతీష్, విష్ణు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న రావడం జరిగింది మల్లన్న మాట్లాడుతూ బీసీలు స్థానిక సంస్థల్లో అధిక అధిక సంఖ్యలో సర్పంచులుగా కౌన్సిలర్లుగా ఎంపీటీసీలుగా జడ్పిటీసిలుగా గెలవాలని పార్టీలకు అతీతంగా బీసీలు ఒక్కటై గెలవాలని సూచించారు దీనికి పూర్తిగా సహాయ సహకారాలు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నుండి అందిస్తాము అన్నారు.



# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

## హుజురాబాద్ డిఎం రవీంద్రనాథ్

**భీమదేవరపల్లి జనార్ 5 ప్రజా జ్యోతి....**



శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవంలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తెలిపారు. ఆదివారం దేవాలయానికి విచ్చేసిన డిఎంకు దేవాలయ సిబ్బంది, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. డిఎం జాతర ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తూ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డిపో ఆర్టీసీ ప్రయాణికుల ను చేరవేయుటకు కొత్తకొండ ఆర్టిసి బస్టాండ్ ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కండక్టర్ వి భద్రయ్యతో పాటు ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కొత్తకొండ జాతర స్పెషల్ బస్సులు వయా మాణిక్యపూర్. జీలుగుల. గోపాల్పూర్ మీదుగా కొత్తకొండకు వరుసగా మూడురోజులు రోజుకు 20బస్సులు 120ట్రిప్పుల చొప్పున నడపబడును. ప్రయాణికులకు పెద్దలకు :50:00రూపాయలు. పిల్లలకు :30:00రూపాయలు ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చున్నారు.

# చైనా మాంజ విక్రయిస్తే కేసులే: సిపి అంబర్ కిషోర్ ఝా

## చైనా మాంజా కొన్న,అమ్మిన సహించేది లేదు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ ప్రతినిధి జనవరి 5 ప్రజా జ్యోతి న్యూస్**

సంక్రాంతి పర్వదినాన సాంప్రదాయ బద్ధంగా గాలిపటాలు ఎగరవేయడం ఆనవాయితీ అయితే ప్రకృతిని, ఇటు ప్రజలకు అటు పక్షులకు నష్టం కలిగింపజేస్తే సహించేది లేదని అలాంటి నష్టం కలిగించే చైనా మాంజాలపై పోలీసులు ఆంక్షలు విధించారు. చైనా మాంజలతో లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని అలాంటి సహించేది లేదని వరంగల్ కోత్వాల్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో సిపి మాట్లాడుతూ.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువతి, యువకులు గాలిపటాలను ఎగరవేయడానికి సిద్ధమవుతున్న వేళ గాలి పటాల విక్రయదారులు చైనా మాంజాను విక్రయించడం జరుగుతోంది. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం కావడంతో పాటు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో సుమారు 2లక్షల 62వేల రూపాయల విలువైన చైనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతొందని. ప్రధానం ప్రజలు సైతం చైనా మాంజా వినియోగం పట్ల దూరంగా వుంటూ ఎవరికి హాని కలగని సాధారణ దారంలో గాలిపటాలను ఎగురవేసుకోవాలని. అలాగే ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# కనీస అవసరాలు తీర్చలేని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగం

## సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి -ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు గౌడ జన హక్కుల పోరాట సమితి పూర్తి మద్దతు

**జనగామ / జనవరి 05 (ప్రజాజ్యోతి) :**



జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో గత 27 రోజులుగా కొనసాగుతున్న నిరవేదిక సమ్మెకు మద్దతుగా గౌడ జన హక్కుల పోరాట సమితి పూర్తి మద్దతు ప్రకటిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తూ విద్యా వ్యవస్థకు మూల స్తంభాలుగా నిలిచిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అందటం లేదన్నారు. తక్షణమే వారిని విద్యాశాఖలో క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వాలు మరిచినప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లను నెరవేర్చాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు హనుమకొండలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సావిత్రీ భాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించినందుకు అభినందలు తెలియజేస్తూ గత 27 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కస్తూర్బా గాంధీ మహిళ ఉపాధ్యాయ, ఉద్యోగుల బాధలను కూడా చూసి వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఇది విద్యార్థులకే పరీక్షా కాలం కాదు, ప్రభుత్వానికి కూడా పరీక్షా కాలమే అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. కనీస అవసరాలు కూడా తీర్చలేని చాలీచాలని వేతనాలతో కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి జీవితాలలో వెలుగును నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్ గౌడ్, తెలంగాణ కల్లుగీత, వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మగారి పరమేశ్వర్ , గౌడ జన హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ గౌడ్, జనగామ జిల్లా నాయకులు వంగ రవి గౌడ్ గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద మనోజ్ కుమార్ గౌడ్, చిన్న గౌడ్, సతీష్ గౌడ్, హరిప్రసాద్ గౌడ్ తదితర రాష్ట్ర నాయకులు మద్దతు ప్రకటించడం జరిగింది.

# బట్టి సభకు బైలెల్లిన కాంగ్రెస్ శ్రేణులు..!



## పరకాల ఎమ్మెల్యే ఆదేశంతో భారీ ర్యాలీ నిర్వహణ

## పరకాల అభివృద్ధి రేవూరితోనే సాధ్యం: కోయ్యడ శ్రీనివాస్

**పరకాల ప్రతినిధి జనవరి 5 ప్రజా జ్యోతి న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వరంగల్ పర్యటన సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. బట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఉప ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున బయలుదేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అయిందని గుర్తు చేశారు.

# టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక

**దామెర, జనవరి 05, ప్రజా జ్యోతి:**



దామెర మండలం తక్కళ్లపహాడ్ టీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు దాడి రవి, దాడి భిక్షపతి లు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సభను పురస్కరించుకొని ఆదివారం మాజీ సర్పంచ్ బింగి రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రకాష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రయ్య, అశోక్, రాజ్ కుమార్, నాగేందర్, శ్రీనివాస్, రవీందర్, మహేందర్, విజేందర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్ప కాలనీ శివాలయం నిర్మాణ కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 05**

గణపురం మండలంలోని సింగరేణి రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెలబోయిన సురేందర్, జనరల్ సెక్రటరీగా భైరబోయిన కొమురయ్య, ప్రధాన కమిటీ సభ్యులుగా మేక సిద్దయ్య ,భాస్కర్ రెడ్డి ఓరం లక్ష్మణ్ తంద్ర ముగిలి రేణికుంట్ల సమ్మయ్య కుందేళ్ళ మల్లయ్య, కోటేశ్వరరావు రమణారెడ్డి, కే శ్రీనివాసరావు, కోశాధికారులుగా మేక సిద్దయ్య తుమ్మ మురళి కే శ్రావణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికయ్యారు.

# ములుగు లయన్స్ క్లబ్ కు అవార్డులు







– బెస్ట్ సెకండ్ సెక్రెటరీగా ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ చంచు రమేష్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఎఫ్,రీజన్ వన్ పెద్దిన్ రీజన్ మీట్ కార్యక్రమం కేఎల్ఎం కన్వెన్షన్ చింతగట్టు హన్మకొండలో అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ది రీసన్ మీట్ లో మూడు జోన్లలో 12 లయన్స్ క్లబ్బులు పాల్గొన్నారు. క్లబ్ వారీగా వారి యొక్క సేవా కార్యక్రమాలు బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ రీజన్ మీట్ లో ములుగు లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు అనేక అవార్డులు వరించాయి. ఫస్ట్ బెస్ట్ స్క్రాప్ బుక్,సెకండ్ బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్, సెకండ్ బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీస్,అంగర్ రిలీఫ్ అవార్డులతో పాటు సెకండ్ బెస్ట్ సెక్రెటరీగా చంచు రమేష్ ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ రీజన్ మీట్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థోపెటిక్ సర్జన్ కిమ్స్,షైన్ హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ ఏ.వి గురువారెడ్డి మాట్లాడుతూ.. రూరల్ ఏజెన్సీ ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ యొక్క సేవ కార్యక్రమాలు అవసరార్థులకు అందించడంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెద్ది రేవతి రీజన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ములుగు చుట్టుపక్కల గ్రామాలలో ములుగు లయన్ క్లబ్ యొక్క సేవ కార్యక్రమాలు చేపడుతూ అవగాహన సదస్సులు అంగర్ రిలీఫ్,కంటి పరీక్షలు డయాబెటిక్ పరీక్షలు, చలికాలంలో చలి దుప్పట్లు పంపిణీ,స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు నోట్ బుక్స్ ఆల్ ఇన్ వన్ బుక్స్,స్కూల్ బ్యాగ్స్ వంటివి పంపిణీ చేస్తున్నారని క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి20 ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు,ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె చంద్రశేఖర్ ఆర్య,సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి,పిడిజిలు సుధాకర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, కన్నా పరశురాములు, ముచ్చ రాజిరెడ్డి 320 ఎఫ్ జిల్లా క్యాబినెట్ మెంబర్లు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు,ప్రెసిడెంట్ లయన్ మెరుగు రమేష్,సెక్రెటరీ లయన్ చంచు రమేష్, కోశాధికారి ఎస్.రవీందర్ రెడ్డి,లయన్ కొండి సాంబ శివ,లయన్ ఎస్.కమలాకర్ రావు,లయన్ డాక్టర్ పూజారి రఘు,లయన్ డి.శ్రీనివాస్,లయన్ ఆడెపు రాజు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెంలో కబడ్డీ పండుగ

మొదటి పేజీ తరువాయి

ఆదివారం రోజున వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగెం ప్రభుత్వ పాఠశాలలో వరంగల్ జిల్లా స్థాయి 16సంవత్సరాల లోపు బాలబాలికల ఐదు జోన్ల కబడ్డీ టోర్నమెంట్ ఎంపిక క్రీడలు నిర్వహించారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా బాలుర జట్టును బాలికల జట్టును ఎంపిక చేసి కోచింగ్ క్యాంప్ నిర్వహించి, త్వరలో జరగబోయే సబ్ జూనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా (బాలురు)వర్ధన్నపేట ప్రథమ స్థానంలో నిలవగా,ఖానాపూర్ రెండవ స్థానంలో నిలిచారు. (బాలికలు)నర్సంపేట సబ్ డివిజన్ మొదటి స్థానంలో నిలవగా,ఖానాపురం రెండవ స్థానం గెలుచుకుంది. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్,ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్,హన్మకొండ జిల్లా లైబ్రరీ చైర్మన్,హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ పాల్గొని మాట్లాడుతూ.. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో బాగా రాణించి,జిల్లాను ప్రథమ స్థానంలో నిల్పాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఎంపిక సమయంలో అవసరమైన భోజన సదుపాయాలు,ఇతర వసతులను కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు డాక్టర్ కదారి శ్రీనివాస్ యాదవ్,రామరావు




యాదవ్,కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్,హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి,సంగెం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా,మాజీ జిల్లా కార్యదర్శి మందాటి లక్ష్మారెడ్డి,జిల్లా నాయకులు కడిదేలా కట్టస్వామి,బిసి బహుజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లేపు శ్యామ్ సుందర్,సంగెం మండల బిసి సంఘం అధ్యక్షులు వెల్పుల అనిల్ యాదవ్, మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్,ట్రెజరర్ ముఖర్జీ,జాయింట్ సెక్రెటరీ కక్కెర్ల మల్లికార్జున్,సంగెం తాజా మాజీ సర్పంచ్ గుండేటి బాబు,ఎస్.కె హాసన్, నారాయణ, అక్తర్, రవీందర్, సాబీర్ అలీ,రవీనా,సతీష్,నాగరాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

## వర్ధన్నపేట ఎస్సై బి, చందర్

**వర్ధన్నపేట జనవరి 05 (ప్రజా జ్యోతి ):** రహదారి భద్రత వారోత్సవాలు జనవరి 1 నుండి , 31వరకు వర్ధన్నపేట పోలీసు వారు వినూత్న కార్యక్రమం చేపట్టినారు. వర్ధన్నపేట ఎస్సై బి చందర్ మరియు సిబ్బంది వర్ధన్నపేట పట్టణంలో వాహనదారులకు రహదారి భద్రత విషయంలో తగు సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలని, హెల్మెట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ, హెల్మెట్ ధరించని వాహనదారులకు గులాబీ పువ్వు ఇస్తూ హెల్మెట్ ధరించాలని సూచించనైనది. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదానికి గురై కుటుంబానికి దూరం కావద్దని యువతకు సందేశం ఇవ్వనైనది.




# నేటి మహాధర్నాను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు

**మొగుళ్లపల్లి జనవరి 05 ప్రజాజ్యోతి:** నేడు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పథకం 15000ఇస్తానన్న హామీని తుంగలో తొక్కి 12000వేలు ఇవ్వడంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ అనుబంధ కమిటీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**మంగపేట, జనవరి 05(ప్రజా జ్యోతి ):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో ఆప్టివిజన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం మండల అధ్యక్షులు కటుకూరి సాంబశివరావు మాట్లాడుతూ ఆప్టివిజన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హాస్పిటల్ సహకారంతో క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ క్యాంపుని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం గౌరవ అధ్యక్షుడు జానపట్ల జయరాజు, ఉపాధ్యక్షుడు స్నేహ కుమార్, ఆప్టివిజన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హాస్పిటల్ నిర్వాహకులు రవి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్జీవోస్ సిటీ అధ్యక్షుడికి ఘన సన్మానం

**వరంగల్ సిటీ, జనవరి 5 (ప్రజాజ్యోతి):** టీఎస్జీవోస్ వరంగల్ సిటీ అధ్యక్షుడిగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన శంకేసి రాజేష్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రంగశాయిపేటకు చెందిన దామర గుట్ట వాకర్స్ ఆధ్వర్యంలో శంకేశి రాజేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వాకర్స్ ఆకాంక్షించారు. బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ కమిటీ శాశ్వత అధ్యక్షులు కుల్ల వీరస్వామి, అధ్యక్షులు బక్కి రవీందర్, కోశాధికారి గుండు మోహన్ మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 7న తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**– సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**

**మరిపెడ,జనవరి05(ప్రజాజ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనవరి 7న తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు లబ్ధిదారులు వ్యక్తిగత దరఖాస్తులతో తరలిరావాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపునిచ్చారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఐ (ఎం) జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 48 గ్రామపంచాయతీలల్లో 20 గ్రామాలలో, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులలో సిపిఐ(ఎం)బృందం 8 టీంల ద్వారా సర్వే నిర్వహించినట్లు తెలిపారు.ఈ సర్వేలో కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చినట్లు వాటి వివరాలను ఆయన వెల్లడించారు. మండలంలో వీరారం,ఉల్లెపల్లి,తాళ్ల ఉకల్, తదితర గ్రామాలలో దళితుల కు పట్టాలు ఇచ్చారు కానీ అట్టి భూమి ఎక్కడుందో ఇంతవరకు ప్రభుత్వాలు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తాహాసిల్దార్ కార్యాలయం ముందుకు ధర్నాకు రావాలని ఆయన దళితులకు పిలుపునిచ్చారు.అంతేగాక ప్రజాపాలన లో ప్రజలు గ్యాస్, విద్యుత్తు, ఆసరా పింఛన్లు, కౌలు రైతులు,తదితర సమస్యలపై ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొని సంవత్సరం పూర్తయిందని తెలిపారు.కానీ ఇందులో తండాలలో ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల ప్రజలకు ఇంకా కొంతమందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు కావడం లేదన్నారు.విద్యుత్ అధికారులకు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఫిర్యాదు చేసిన అధికారులకు, ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలనీ, బొత్తల తండ,కుణ్య తండా, మందుల కాలనీ,ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తేలింది అన్నారు.నీళ్లు వచ్చిన పైపులు లీకేజీలు బురద నీరు వస్తుందని పేర్కొన్నారు.పట్టణ నడిబొడ్డున సెంటర్ లైట్లు సక్రమంగా వెలగటం లేదని ఈ లైట్లు పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రయోజనం లేదన్నారు. మండలంలోగ్రామపంచాయతీలకు నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు విద్యుత్తు లైట్లు వెలిగించలేక చేతులు




ఎత్తేసారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతగానో ఎదురు చూసామన్నారు.అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు జరుగుతున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇల్లు ఇవ్వాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఇటీవల కాలంలో సదరం సర్టిఫికెట్ పేరుతో పర్సంటేజీలు తగ్గిస్తున్నారని వికలాంగులకు పింఛన్లు రాకుండా ఆగిపోయినట్లు వారు మాకు ఆవేదన వినిపించాయన్నారు. దీని ఫలితంగా పింఛని రాని పరిస్థితి వికలాంగులకు ఉందని వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తాహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు రావటానికి సిద్ధంగా ఉన్నారని వారంతా రావాలని వారికి విజ్ఞప్తి చేశారు.కౌలు రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి గత అనేక సందర్భాల్లో చెప్పారని నిన్నటి క్యాబినెట్ సమావేశంలో కౌలు రైతుల సమస్య చర్చించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.లేనియెడల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ నాయకులు జిన్న లచ్చన్న,కొండ ఉప్పలయ్య,ఇతర ప్రజా సంఘాల నాయకులు నవిలే వెంకన్న, వడ్లకొండ ఉప్పలయ్య,అనపర్తి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు

**అండగా జేడి ఫౌండేషన్ ఉంటుందని హామీ..**

**పర్వతగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన బుర్కి అశోక్ (30) 2013 సంవత్సరంలో ఆనారోగ్యంతో కుడికాలికి పుండు అవడంతో ఎన్ని హాస్పిటల్లో తిరిగినా ఫలితం లేక మోకాలు కింది వరకు కాలును తీసివేశారు అప్పటి నుండి ఇంటికే పరిమీతమైన అశోక్ ను తల్లితండ్రులు పోషిస్తున్నారు. ప్రస్తుతం వారి తల్లిదండ్రులు సోమయ్య-సోమమ్మ వృద్ధాప్యంలో ఉండటంతో పోషణ భారం అవుతుందని స్థానిక పరిచయస్తుల ద్వారా మాజీ సిబిఐ డైరెక్టర్ ఐపియస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్ళగా జేడీ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ కవిత రెడ్డి దృష్టికి ఉమ్మడి వరంగల్ జిల్లా జేడీ ఫౌండేషన్ కన్వీనర్ గుడెల్లి శివకుమార్ తిసుకొని వెళ్ళగా వారితో పాటు తదితరులు కల్లెడ గ్రామంలోని అశోక్ నివాసానికి వచ్చి ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు.అశోక్ కిరాణా షాపు లేదా చేప్పుల షాపు కాని ఏర్పాటు చేపించి జీవనభృతి కోరకు సహకరించాలని కోరగా తప్పకుండా జేడీ ఫౌండేషన్ సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రేస్ క్లబ్ మండల అధ్యక్షులు నాగరాజు,నాగుల రాజు,గూడ నరేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రేస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పర్వతగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తతెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్ రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి,వర్ధన్నపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ విజేందర్ బొట్ల వీరన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం

**యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**

**వర్ధన్నపేట జనవరి 05 (ప్రజా జ్యోతి ) :** దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి పదవి బీసీకి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం డిమాండ్ చేశారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు.పదేళ్లలో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా న్యాయం చేస్తానంటే నమ్మేందుకు బీసీలు అమాయకులు కాదన్నారు.బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా,వారికి న్యాయంగా అందించవలసిన నిధులను కూడా ప్రక్కదోవ పట్టించారని ఆరోపించారు.అధికారం పోయిన తర్వాత కపట ప్రేమ చూపుతో కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమై మొసలికన్నీరు కారుస్తుందని విమర్శించారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకు రావడం విచిత్రంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని మండిపడ్డారు.బీసీలంతా ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పెద్దపీట వేస్తుంటే,బీఆర్ఎస్ కు నచ్చడం లేదని అందుకే ఈ దొంగ దీక్ష పేరిట డ్రామాలు మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## అంధ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**వరంగల్ సిటీ, జనవరి 5(ప్రజాజ్యోతి):**



వరంగల్ స్టేషన్ రోడ్ లో గల బాపూజీ కమ్యూనిటీ హాల్ లో కాకతీయ - 1 దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షురాలు అడ్డూరి వాణి అధ్యక్షతన ఆదివారం సమాఖ్య సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. సమాఖ్యలోని దివ్యాంగుల పొదుపు సంఘ సభ్యుడు పైడిపెల్లి వాస్తవ్యుడు పేరమాండ్ల రాజేందర్ ఇటీవల జరిగిన తెలంగాణ డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణుడై స్కూల్ టీచర్ గా ఉద్యోగం సాధించాడు. అందుకు గాను సమాఖ్య తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. పరమాండ్ల రాజేందర్ అంధుడు అయినప్పటికి పట్టుదలతో టీచర్ ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు. వీరి స్ఫూర్తితో దివ్యాంగులు ప్రభుత్వ ఉద్యోగాలలో రాణించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం దివ్యాంగుల సమక్షంలో రాజేందర్ ను ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఆర్పి అంబటి రాజేందర్, ఉపాధ్యక్షుడు దీకొండ సాయిరాం, కార్యదర్శి సిలువేరు రాజేశ్వర్, అనిత, రమాదేవి, అంకుష్, రాజు, శారద లతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చెట్ల కొమ్మలను తొలగించిన విద్యుత్ సిబ్బంది

**మహాముత్తారం,జనవరి 5. ప్రజాజ్యోతి**

మండలంలోని ములుగుపల్లి గ్రామంలో ఆదివారం విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను విద్యుత్ సిబ్బంది తొలగించారు. ప్రమాదకరాంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించిన ఏఈ ప్రశాంత్ రెడ్డి సబ్ ఇంజనీర్ కొమురయ్య జే ఎల్ ఎం రమేష్ సిబ్బంది రత్నాకర్ రాజయ్యలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ శాఖ అధికారులు

**– భయ ఆందోళనతో జీవిస్తున్న గ్రామాల ప్రజలు**

**పర్వతగిరి, జనవరి 05 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలంలోని రావురు గ్రామానికి చెందిన బండి సతీష్ ఇంటి పైన గ్రామానికి వెళ్లే విద్యుత్ లైన్ ఉండటంతో ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న నాథుడే లేడని వాపోతున్నారు.. చిన్న పిల్లలు, మహిళలు స్లాప్ పైయికి ఎక్కుతారని అనుకోకుండా జరగరానికది జరిగితే బాధ్యులు ఎవరని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఇంటి పై ఉన్న విద్యుత్ వైర్లను తీసివేసి నూతన లైన్లు నిర్మించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడని కోరుతున్నారు. మండలంలోని దౌలత్ నగర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో వ్యవసాయ బావులు, బోర్లకు సరఫరా అయ్యే 11 కెవి విద్యుత్ లైన్ లోని ఓ వైరు లూజ్ అయి ఎస్సీ కాలనీలోని ఇండ్లపై దగ్గరికి వేలాడుతుండడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురి చెందుతున్నారు. గతంలో సైతం వర్షాకాలంలో రెండుసార్లు ఇలాగే జరిగిందని, అప్పుడు మామూలుగా మరమ్మత్తులు చేసి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రిందికి వేలాడిన విద్యుత్ వైర్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, సుమారు 20 కుటుంబాల ఇళ్లపై నుంచి ఈ లైను వెళ్లిందని వాపోతున్నారు. ఈ విషయం స్థానిక విద్యుత్ అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని బర్ల సుజాత, బర్ల లావణ్య, ఉమా, కోమల, యాకయ్య, రాములు, స్వామి, సారమ్మ తదితరులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ ఆఫీసర్లు వ్యవసాయ విద్యుత్తు లైను కాలనీలో నుంచి కాకుండా, పక్కనే ఉన్న పొలాల మీదుగా మళ్ళించాలని వారు కోరుతున్నారు.





# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో పవర్ స్ప్రేయర్ల పంపిణీ

**గీసుగొండ, జనవరి 5 (ప్రజాజ్యోతి):**
భారత్ వికాస్ పరిషత్ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గీసుకొండ మండలం కొమ్మల గ్రామంలో రైతులకు పవర్ స్ప్రేయర్లను రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. అదామ ఇండియా ప్రై. లిమిటెడ్ సహకారంతో స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విష్ణు ప్రియ గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారత్ వికాస్ పరిషత్ ఉపాధ్యక్షుడు చెంచల్ అగర్వాల్ అధ్యక్షత వహించి, గో ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. బీవీపీ కార్యదర్శి కే.సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల వారికి తమ తోడ్పాటు నందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేద రైతు కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు వారికి పవర్ స్ప్రేలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పంటలను పండించాలని అన్నారు. గీసుకొండ మండలం అనంతరం, కొమ్మాల, విశ్వనాథపురం, ఎలుకుర్తి, గీసుకొండ గ్రామాలకు చెందిన రైతులను ఐదుగురిని గ్రూపులు ఏర్పాటు చేసి 35 మంది రైతులకు 7 పవర్ స్ప్రే లను అందించినట్లు కార్యక్రమ కన్వీనర్ వి. రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీపీ బాధ్యులు వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి, దామోదర్ మరియు గ్రామ పెద్దలు హనుమంతరావు, మరిపూడి శ్రీనివాస్, నిమ్మగడ్డ జాన్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.






# టేకుమట్ల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన బీజేపీ

## జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రాం చందర్ రావు

**టేకుమట్ల జనవరి 05 ప్రజాజ్యోతి న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాం చందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజుగౌడ్,ఇరువురు నూతనంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షున్ని కమిటీ సభ్యులను శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సేవచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు బొం గోని నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్ గౌడ్ ఉపాధ్యక్షులు అంబుల కుమార్ యాదవ్,కోశాధికారి ఎడ్ల సురేష్ యాదవ్, కార్యదర్శి ఆకునూరి సతీష్,కన్నూరి రమేష్,బొజ్జపెల్లి రాజేందర్,మేడిపల్లి నరేష్ సుంకరపల్లి దేవేందర్,రో టాల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షం ప్రజల పక్షం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై

**టేకుమట్ల జనవరి05 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల జనవరి 05 ప్రజాజ్యోతి న్యూస్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజాపక్షం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్సై ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు పత్రికా సోదరులు వారధిగా ఉంటూ ప్రజలకు చేరవేసే విధంగా సేవ చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ దాట్ల కుమారస్వామి,హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య,ప్రెస్ క్లబ్ మండల కమిటీ అధ్యక్షుడు ప్రజాపక్షం రిపోర్టర్ బొంగోని నరేష్, ప్రధానకార్యదర్శి గొల్లెపేల్లి సంతోష్ గౌడ్,ఉపాధ్యక్షులు అంబుల కుమార్ యాదవ్,ఎడ్ల సురేష్ యాదవ్,ఆకునూరి సతీష్,రో టాల సురేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

